RNI-TELTEL/2017/72695

12 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :283

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో కవిత భేటీ



హైదరాబాద్ : టీఆర్ఎస్ ఎమెల్సీ కవిత ప్రగతిభవన్ లో సీఎం కేసీఆర్ ను కలిశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో తన నివాసంలో ఆమె ఇవాళ సీబీఐ విచారణను ఎదుర్కొన్నారు. ఏడున్నర గంటల పాటు జరిగిన సుదీర్ఘ విచారణ ఈ సాయంత్రం 6.30 గంటలకు ముగిసింది. అనంతరం కవిత ప్రగతి భవన్ కు వెళ్లి సీఎం కేసీఆర్ తో సమావేశమయ్యారు. సీబీఐ విచారణ తీరుతెన్నులను తండ్రితో చర్చించారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో విచారించిన అనంతరం సీబీఐ స్పందిస్తూ, ప్రస్తుతానికి కవిత విచారణ ముగిసినట్టేనని వెల్లడించింది. ఇప్పటికే అవసరమైన సమాచారాన్ని సేకరించామని, అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని తెలిపింది.

# కవితకు 91 సీఆర్పీసీ నోటీసులు..

## తాము చెప్పినచోట విచారణకు రావాలని సీబీఐ ఆదేశం



### కవిత నివాసంలో ముగిసిన సీబీఐ విచారణ

### కవితను ఏడు గంటలకు పైగా ప్రశ్నించిన సీబీఐ

హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ మరోసారి నోటీసులు ఇచ్చింది. ఇవాళ దాదాపు 7 గంటలకుపైగా విచారించిన సీబీఐ అధికారులు వెళ్తూ ఆమెకు 91 సీఆర్పీసీ నోటీసులను ఇచ్చారు. తాము చెప్పిన చోట విచారణకు రావాలని ఆమెకు నిర్దేశించారు. త్వరలోనే విచారణకు సంబంధించిన తేదీలను తెలియజేస్తామని సీబీఐ అధికారులు చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి ఇవాళ విచారణ సందర్భంగా సీబీఐ అధికారులు అడిగిన డాక్యుమెంట్ లేదా డిజిటల్ డివైజ్ ను నిర్ణీత గడువులోగా కవిత సమర్పించాల్సి ఉంటుందని సమాచారం. 91 సీఆర్పీసీ నోటీస్ అందుకున్న వ్యక్తి తప్పనిసరిగా విచారణ అధికారి ముందు హాజరుకావాల్సి ఉంటుంది. తమ న్యాయ నిపుణులతో జరిగిన భేటీలో 91 సీఆర్పీసీ నోటీసులపైనే కవిత చర్చించారని తెలుస్తోంది. ఇక ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6.30 వరకు.. దాదాపు ఏడున్నర గంటల పాటు సీబీఐ అధికారులు కవితను ప్రశ్నించారు. మహిళా అధికారులతో కూడిన ఆరుగురు సభ్యుల సీబీఐ టీం.. 160 సీఆర్పీసీ కింద కవిత స్టేట్ మెంట్ ను రికార్డు చేశారు. ఈ ప్రక్రియ

మొత్తాన్ని వీడియా రికార్డింగ్ కూడా నిర్వహించినట్లు సమాచారం. ఉదయం నుంచి అడ్వొకేట్ సమక్షంలో అధికారుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం భోజన సమయం తర్వాత సీబీఐ అధికారులు అడ్వొకేట్‌ను బయటకు పంపి.. కవితను విడిగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఈడీ కవిత పేరు ప్రస్తావించిన తర్వాత.. కవితకు సీబీఐ నోటీసు ఇచ్చింది. నిందితులైన బోయినపల్లి అభిషేక్ రావు, అరుణ్ రామచంద్ర పిళ్లై, ఇండో స్పిరిట్ ఎండీ సమీర్ మహేంద్రు స్టేట్‌మెంట్ ఆధారంగా కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం.

## కవిత సీబీఐ విచారణను లైవ్ ఇవ్వాలి

- ఢిల్లీ లిక్కర్ స్కాంలో కల్వకుంట్ల కవితపై ఆరోపణలు
- కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ
- నేడు కవిత నివాసంలోనే విచారణ
- కవిత ఏంచెబుతుందో అందరికీ తెలియాలన్న నారాయణ

వివరాలు 2లో..



హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొం టున్న టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ అధికారులు విచారిస్తున్న సంగతి తెలిసిందే. నేడు హైదరాబాదులో కవిత నివాసానికి చేరుకున్న 11 మంది సభ్యుల సీబీఐ బృందం ఆమెను ప్రశ్నిస్తోంది. బంజారాహిల్స్ లోని కవిత నివాసంలో న్యాయవాదుల సమక్షంలో

## గల్ఫ్ కార్మికులంటే కేసీఆర్‌కు చులకన



గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500 కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ ఏమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ సీఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాలతో ఆయన సమావేశమయ్యారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేస్తానని కేసీఆర్

వివరాలు 2లో..

## రేవంత్‌కు రాజీనామా లేఖ అందించిన కొండా సురేఖ



హైదరాబాద్ : పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ సీనియర్ లీడర్ కొండా సురేఖ భేటీ అయ్యారు. పీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీకి రాజీనామా లేఖను రేవంత్ కు అందజేశారు. పీసీసీ కమిటీపై అసంతృప్తితోనే రాజీనామా చేస్తున్నట్లు సురేఖ రేవంత్ కు వివరించారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో తన పేరు లేకపోవడం బాధకలిగించదని ఆవేదన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## మానేరు ఇసుక తవ్వకాలపై 13లోగా బదులివ్వండి

హైదరాబాద్ : పెద్దపల్లి జిల్లా మానేరు వాగులో ఇసుక అక్రమ తవ్వకాలపై ఎన్జీటీ విచారణ జరిగింది. బీజేపీ నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై ఇవాళ ఎన్జీటీ చెన్నై బెంచ్ విచారణ జరిపింది. దీనిపై అడ్వకేట్ లక్ష్మణరావు వాదనలు వినిపించారు. మానేరు నది నుంచి అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో ఇసుక తవ్వకాలపై టీఎస్ఎండీ ఈ ఏడాది మార్చిలో టెండర్లు పిలిచిందన్నారు. టెండర్లు దక్కించుకున్న ఎస్.జె.ఆర్ కన్ స్ట్రక్షన్స్ నిబంధనలు అతిక్రమించి..మానేరు వాగులో భారీగా

వివరాలు 2లో..






## మంత్రి పదవినే వదిలేశా.. పదవులు ఓ లెక్కా

నల్లగొండ : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ కమిటీల్లో నా పేరు లేకుంటే హై పవర్ కమిటీలోనూ ఉండొచ్చు.. మంత్రి పదవినే వదిలేశా.. పదవులు ముఖ్యం కాదు." అని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో నల్గొండ నుంచే పోటీ చేయబోతున్నానని..

వివరాలు 2లో..

## ముగిసిన రేసింగ్ లీగ్




హైదరాబాద్ ఇండియన్ రేసింగ్ లీగ్ ముగిసింది. ఉర్రూతలూ గించిన ఈ రేసులో 'గాడ్ స్పీడ్ కొచ్చి' టీమ్ 417.5 పాయింట్లతో మొదటిస్థానాన్ని కైవసం చేసుకుంది. ఇక 385 పాయింట్లతో బ్లాక్ బర్డ్స్ హైదరాబాద్ టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో గోవా (282 పాయింట్లు), నాలుగో స్థానంలో చెన్నై (279 పాయింట్లు), ఐదో స్థానంలో బెంగళూరు (147.5 పాయింట్లు), ఆరో స్థానంలో ఢిల్లీ (141 పాయింట్లు) జట్లు నిలిచాయి. ఈసారి రేసింగ్ లో ఆరు టీమ్స్, 12 కార్లు, 24 మంది డ్రైవర్స్ పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## మాండూస్ ప్రభావం... రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు

మాండూస్ తుఫాను ఎఫెక్ట్ తో తెలంగాణలోని పలు జిల్లాలో ఆదివారం రాత్రి మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. హైదరాబాద్ పరిధిలోని ఖైరతాబాద్, మెహిదీపట్నం, అత్తాపూర్, నాంపల్లి, బంజారా హిల్స్, పంజాగుట్ట, మాసబ్ ట్యాంక్, ఎం.జే.మార్కెట్, అఫ్జల్ గంజ్ ప్రాంతాల్లో వర్షం పడింది. ఫలక్ నుమా, రాజేంద్రనగర్, ఎల్బీనగర్, మలక పేట్, సరూర్ నగర్, చార్మినార్, బహదూర్ పుర, చంద్రంగుట్ట, కార్వాన్, బండ్లగుడ, సైదాబాద్, ఆసిఫ్ నగర్, గోల్కొండ,ఉప్పల్, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, కుత్బుల్లాపూర్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతాల్లోనూ

వివరాలు 2లో..



## షార్ట్ కట్ పొలిటీషియన్లను ప్రజలు తిరస్కరించాలి

- నాగ్ పూర్ లో ఆరో వందే భారత్ రైలు.. ఆదివారం ప్రారంభించిన ప్రధాని మోదీ
- టికెట్ కొని మెట్రో ట్రైన్ లో ప్రయాణించిన ప్రధాని



వివరాలు 2లో..

# ప్రపంచంలోనే సంపన్న కంపెనీ 'యాపిల్'

- కంపెనీ సంపద 2.4 లక్షల అమెరికన్ డాలర్లు
- ప్రపంచంలోని సంపన్న కంపెనీల జాబితాలో రిలయన్స్
- భారత్ నుంచి మొత్తం 20 కంపెనీలకు దక్కిన చోటు

ప్రపంచంలోకెల్లా అత్యంత సంపన్న కంపెనీగా అమెరికాకు చెందిన యాపిల్ సంస్థ నిలిచింది. యాపిల్ కంపెనీ మార్కెట్ విలువ 2.4 లక్షల కోట్ల డాలర్లని లండన్ కు చెందిన హురూన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పేర్కొంది. 2022 ఏడాదికి గానూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంపన్న కంపెనీల జాబితాను ఈ సంస్థ విడుదల చేసింది. ఇక రెండో స్థానంలో 1.8 లక్షల కోట్ల డాలర్ల విలువతో మైక్రోసాఫ్ట్ నిలిచింది. మొత్తం 500 కంపెనీల పేర్లతో లిస్ట్ విడుదల చేయగా.. ఇందులో భారత దేశానికి చెందిన రిలయన్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహా 20 కంపెనీలకు చోటు దక్కింది. ఈ 500 కంపెనీల మొత్తం సంపద 11.1 లక్షల కోట్ల డాలర్లని హురూన్ సంస్థ తెలిపింది. గత రెండేళ్ల అంచనాలతో పోలిస్తే తాజాగా ఈ కంపెనీల విలువ 7 బిలియన్ డాలర్లు పెరిగిందని హురూన్ ఇండియా చైర్మన్ రూపర్ట్ హుగెవెర్ఫ్ చెప్పారు. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీతో పాటు గౌతమ్ ఆదానీకి చెందిన పలు కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. 202 బిలియన్ల అమెరికన్ డాలర్ల విలువతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంపన్న కంపెనీల జాబితాలో 34 వ స్థానాన్ని దక్కించుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విలువ 139 బిలియన్ల అమెరికన్ డాలర్లని హురూన్ రీసెర్చ్ అంచనా వేసింది.



వీటితో పాటు 1.3 లక్షల కోట్ల డాలర్ల సంపదతో ఆల్ఫాబెట్ కంపెనీ ఈ లిస్ట్ లో టాప్ 3 స్థానంలో నిలిచింది. అమెజాన్(1.2 లక్షల కోట్ల డాలర్లు) నాలుగో స్థానం దక్కించుకుంది. ఎలన్ మస్క్ కంపెనీ టెస్లా 672 బిలియన్ డాలర్ల విలువతో ఐదో స్థానంలో, వారెన్ బఫెట్ కంపెనీ బెర్క్ షైర్ హాథవే 624 బిలియన్ డాలర్లతో ఆరో స్థానంలో నిలిచాయి.

## రేవంత్‌కు రాజీనామా లేఖ అందించిన కొండా సురేఖ

-2 పేజి తరువాయి

సీనియర్ నాయకురాలికి పార్టీలో ప్రాధాన్యత లేదని తెలిపారు. వరంగల్ జిల్లా నుంచి ఒక్క లీడర్ కూడా కమిటీలో లేరన్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ చీఫ్ ఖర్గే దృష్టికి తీసుకెళ్లి పార్టీలో మంచి గుర్తింపు వచ్చేలా చేస్తానని..తొందరపడొద్దరంటూ సురేఖకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## మానేరు ఇసుక తవ్వకాలపై 13లోగా బదులివ్వండి

-2 పేజి తరువాయి

ఇసుక తవ్వకాలు చేసిందని తెలిపారు. వందల ట్రక్కుల్లో ఇసుక తరలిస్తున్నారని వివరించారు. అగ్రిమెంట్ చేసుకున్న దానికంటే ఎక్కువ ట్రక్కుల్లో ఇసుక తరలించారని ఆరోపించారు. దీనిపై ఈ నెల 13లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్జీటీ చెన్నై బెంచ్ ఆదేశించింది.

## కవిత సీబీఐ విచారణను లైవ్ ఇవ్వాలి

-2 పేజి తరువాయి

విచారణ కొనసాగుతోంది. అమిత్ అరోరా వాంగ్మూలం ఆధారంగా కవితను సీబీఐ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నారు. కాగా, ఈ వ్యవహారంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుని రాజకీయ ప్రత్యర్థులపై కేంద్రం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవితపై సీబీఐ విచారణను ప్రత్యక్ష ప్రసారం ద్వారా అందరికీ చూపించాలని అన్నారు. విచారణలో కవిత సమాధానాన్ని ప్రజలు ప్రత్యక్షంగా వినాలని అభిప్రాయపడ్డారు. లేకపోతే ఎవరికి వారు తమకు అనుకూలమైన స్టేట్ మెంట్లు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని నారాయణ పేర్కొన్నారు. కోర్టుల్లో వ్యవహారాలనే ఇప్పుడు లైవ్ లో చూపిస్తున్నారని, సీబీఐ విచారణను ప్రత్యక్ష ప్రసారం చేయడంలో ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు.

## ముగిసిన రేసింగ్ లీగ్

-2 పేజి తరువాయి

ఈ పోటీలో 250 నుంచి 300 కిలోమీటర్ల స్పీడ్ తో స్పోర్ట్స్ కార్లు దూసుకుపోయాయి. ఇండియన్ రేసింగ్ లీగ్ సందర్భంగా అంతకుముందు మూడ్రోజుల పాటు (డిసెంబరు 9 నుంచి 11 వరకు) పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. రేసింగ్ జరిగే హుస్సేన్ సాగర్ ఏరియాలో ట్రాఫిక్ డైవర్షన్లు అమలయ్యాయి. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి ఇవాళ్టి వరకు వరకు నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్, ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ రోడ్లను మూసివేశారు. మూడ్రోజులపాటు ఎన్టీఆర్ గార్డెన్స్, ఎన్టీఆర్ ఘాట్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్ మూసివేశారు.

## మాండూస్ ప్రభావం... రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు

-మొదటి పేజి తరువాయి

వర్షం కురిసింది. మేడ్చల్ జిల్లాలోని నాగారం మున్సిపాలిటీ, ఘట్కేసర్ మున్సిపాలిటీల్లో, కీసర, ఘట్కేసర్ మండలాల్లో చిరు జల్లులు కురిశాయి. ఆదిలాబాద్ జిల్లాలో, కొమురంభీం జిల్లాలోని కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్, పెంచికల్ పేట్, ఆసిఫాబాద్ మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది. మరో 12 గంటల్లో మాండూస్ తుఫాను బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణపై మాండూస్ తుఫాన్ ఎఫెక్ట్ కొనసాగుతోంది. ఈనెల 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది.

# షార్ట్ కట్ పొలిటీషియన్లను ప్రజలు తిరస్కరించాలి

-2 పేజి తరువాయి

దేశానికి అభివృద్ధి అవసరమని, షార్ట్‌కట్ రాజకీయాలు కాదని తెలిపారు ప్రధాని నరేంద్రమోడీ. షార్ట్‌కట్ రాజకీయాలతో దేశాభివృద్ధి జరగదని అన్నారు. ప్రధాని మోడీ మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. గతంలో పన్ను చెల్లింపుదారుల సొమ్ము అవినీతి, ఓటుబ్యాంకు రాజకీయాలతో వృథా అయ్యేదని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి మానవీయ స్పర్శతో జరిగిందని అన్నారు.%అభివృద్ధి చెందిన భారతదేశం అన్ని రాష్ట్రాల ఐక్య బలం, పురోగతి, అభివృద్ధి ద్వారా వాస్తవికత అవుతుంది. అభివృద్ధి పట్ల మనకు సంకుచిత దృక్పథం ఉంటే అవకాశాలు కూడా పరిమితంగా ఉంటాయి. గత ఎనిమిదేళ్లలో మేము సబ్‌కా సాత్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో మనస్తత్వం, విధానాన్ని మార్చామని అన్నారు. నాగ్‌పూర్‌లో ప్రారంభించిన, మొదలుపెట్టిన ప్రాజెక్టులు అభివృద్ధి సమగ్ర దృక్పథాన్ని అందించాయని చెప్పారు. రాజకీయ నాయకులు షార్ట్‌కట్ రాజకీయాలకు పాల్పడడం, పన్ను చెల్లింపుదారుల సొమ్మును దోచుకోవడం, తప్పుడు వాగ్దానాలతో అధికారాన్ని చేజిక్కించుకోవడం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# మంత్రి పదవినే వదిలేశా.. పదవులు ఓ లెక్కా

-2 పేజి తరువాయి

. ఇందులో అనుమానం అవసరం లేదని ప్రకటించారు. నల్గొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జనవరి నుంచి రెగ్యులర్ గా నల్గొండలో పర్యటిస్తానని వెల్లడించారు. ప్రస్తుతానికి అభివృద్ధి, సేవా కార్యక్రమాలే ముఖ్యమని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.

**టీఆర్ఎస్ నేతలకు దళితబంధు ఇస్తే కోర్టుకెళ్తా**

దళిత బంధు టీఆర్ఎస్ నాయకులకు ఇస్తే కోర్టును ఆశ్రయిస్తానని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. దళితబంధు పథకానికి అర్హులైన వారికి డ్రా తీసి ఇవ్వాలని, లేకపోతే ఆందోళన చేస్తానని అన్నారు. సీఎం కేసీఆర్ నాలుగేళ్ల కింద దత్తత తీసుకున్న నల్గొండ నియోజకవర్గంలో ఏడాదిలోగా పట్టణంలో 5 వేలు, గ్రామాల్లో 300 ఇళ్ల చొప్పున డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దత్తత అనే మాటకు అర్థం తేవాలంటే పేదలకు ఇళ్లు ఇవ్వాలి గాని.. కేవలం రోడ్లు వెడల్పు చేసి బొమ్మలు పెట్టడం కాదన్నారు.

**సీటొచ్చినా ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తలేరు**

రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రస్తుతం కళాశాలలో సీటు వచ్చినా ఫీజు రియాంబర్స్ మెంట్ ఇవ్వడం లేదని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తన వంతుగా ఈ ఏడాది 28 మంది విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశానని వివరించారు. అలాగే రూ. 378 కోట్లతో రీ టెండర్ వేయించి నాగార్జున సాగర్ హైవే పూర్తి చేయించానన్నారు. నల్గొండలో వెంకటేశ్వర కాలనీలో 100 కోట్ల స్థలంలో పార్టీ ఆఫీస్ కట్టారని చెప్పారు. గుడి ఉన్న చోట పార్టీ ఆఫీస్ కట్టారని.. అయితే తాను ఎమ్మెల్యే అయ్యాక పార్టీ ఆఫీస్ మార్పిస్తానని చెప్పారు. వేల కోట్ల రూపాయలతో పలు ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించానని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# గల్ఫ్ కార్మికులంటే కేసీఆర్‌కు చులకన

-మొదటి పేజి తరువాయి

హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. కేసీఆర్ కు అహంకారం తలకెక్కిందని, గల్ఫ్ కార్మికులను ఉద్దేశించి చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం సంగతి దేవుడెరుగు... గల్ఫ్ లో చనిపోతే వారి శవాలను కూడా తీసుకురాలేదని ఫైర్ అయ్యారు. నేటికీ ఎంతో మంది గల్ఫ్ లో ఉద్యోగాలు దొరకక, ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోయి జైళ్లలో మగ్గుతున్నారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీయే రాష్ట్రంలో ఉంటే గల్ఫ్ కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. విదేశాలతో మాట్లాడి అక్కడున్న సమస్యలను, ఇబ్బందులను పరిష్కరించే అవకాశం ఉందన్నారు. బీజేపీకి ఒక్కసారి అవకాశమిస్తే గల్ఫ్ కార్మికుల సంక్షేమ డిమాండ్లన్నీ నెరవేర్చడంతో పాటు గల్ఫ్ బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వచ్చే ఎన్నికల్లో తాండూరు టికెట్ నాకే



వచ్చే ఎన్నికల్లో తాండూరు నుంచి తానే బరిలో ఉంటానని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. కేసీఆర్,కేటీఆర్ నాకు టికెట్ ఇస్తారంటూ ఆయన చెప్పారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తానే సీనియర్ ను అన్నారు. పెద్దేముల్ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన ఇవాళ పాల్గొన్నారు. తన అభిమానులు ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని.. టికెట్ తనకే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటినుంచి ప్రతి టీఆర్ఎస్ కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానన్నారు. అలాగే జనవరి నుంచి పల్లెపల్లెకు పట్నం పేరుతో కార్యక్రమం మొదలుపెడతానని పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. గత కొంతకాలంగా తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి పట్నం మహేందర్ రెడ్డికి మధ్య విభేదాలున్నట్లుగా టాక్ వినిపిస్తోంది. ఈ నేపధ్యంలో ఈ సారి తాండూరు ఎమ్మెల్యే టికెట్ తనకే ఇస్తారని పట్నం మహేందర్ రెడ్డి ప్రచారం చేయడం టీఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఖమ్మం జిల్లాలో చిరుత సంచారం.. భయాందోళనలో ప్రజలు



**హైదరాబాద్** చిరుత సంచారం కలకలం రేపుతోంది. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం మేడేపల్లిలో చిరుత సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు. సాయంత్రం సమయంలో ఒంటరిగా బయటకు రావద్దని సూచించారు. చిరుతను బంధించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సీఎం కేసీఆర్ నాయకత్వంలో పండుగలకు పూర్వ వైభవం



**హైదరాబాద్ :** బొడ్రాయి పండగ మన వెనుకటి సంప్రదాయమని, ఇలాంటి సంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ నాయకత్వంలో మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పరిధి కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామంలో ఘనంగా బొడ్రాయి పునఃప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. గ్రామస్తులంతా ఐక్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా బొడ్రాయి పండుగలో పాల్గొనడం సంతోషంగా ఉన్నదన్నారు. మొండ్రాయి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చానన్నారు.

## బీఆర్ఎస్ తో దేశాభివృద్ధి



**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మూన్ ఫంక్షన్ హాల్ లో 30వ వార్డు కౌన్సిలర్ హబీబా బేగం ఖదీర్ ఖాన్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని, దేశ ప్రజలందరికీ తెలంగాణ పథకాలు అమలు చేసి అన్ని రంగాల్లో భారత దేశాన్ని అభివృద్ధి పరచాలని కేసీఆర్ బీఆర్ఎస్ ను స్థాపించారన్నారు. 24 గంటల విద్యుత్, తాగునీరు, సాగునీరు, కల్యాణ లక్ష్మి, దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని పార్టీల నాయకులు గులాబీ కండువా కప్పుకుంటున్నారన్నారు. 40 ఏళ్లలో జరగని అభివృద్ధి ఎనిమిది ఏళ్లలో పెద్దపల్లి నియోజకవర్గంలో చేసి చూపామని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల నిర్వహణ పై మంత్రి తలసాని సమావేశం



తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని పండుగలను ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. రేపు క్రిస్టియన్ భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. క్రిస్మస్ వేడుకల నిర్వహణపై పలు క్రిస్టియన్ సంస్థలు, పాస్టర్లతో మంత్రి తలసాని మారేడ్‌పల్లిలోని తన నివాసంలో సమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న క్రిస్టియన్లకు గతంలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు క్రిస్టియన్ భవనం నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. ఇందుకోసం ఉప్పల్ భగాయత్‌లో ప్రభుత్వం 2 ఎకరాల స్థలం కేటాయించిందని గుర్తు చేశారు. సోమవారం ఈ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేపట్టనున్నట్లు చెప్పారు. అదేవిధంగా క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ నెల 13 వ తేదీన నూతన దుస్తుల గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ ఉంటుందని మంత్రి తలసాని చెప్పారు.

# బీఎస్పీ లో చేరిన యువత..

## గ్రామ గ్రామాన నీలి జెండా పాతుతం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సిద్దు రావణ్....



**(జహీరాబాద్/శుభ తెలంగాణ)** బహుజన్ సమాజ్ పార్టీ జహీరాబాద్ పార్టీ కార్యాలయంలో ఆదివారము నాడు న్యాల్కల్ మండలానికి చెందిన పలు గ్రామాల యువకులు కాంగ్రెస్ టిఆర్ఎస్ ఇతర పార్టీల నుండి బీఎస్పీ పార్టీలోకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధూ రావణ్ నీలి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ అభివృద్ధి జరగాలన్న రైతులకు న్యాయం జరగాలన్న అన్ని సమస్యలు పరిష్కారం కావాలన్నా కేవలం బిఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో సాధ్యమని పెద్ద ఎత్తున యువకులు చేరుతున్నారు రాబోయే రోజులలో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నీలి జెండా ఎగరేస్తాం ప్రతి గుండెను తడతాం ఎట్టి పరిస్థితుల్లో ఏనుగెక్కి వెళ్ళేది ఖాయమని ప్రకటించాడు ఇట్టి కార్యక్రమంలో పార్టీ సీనియర్ కార్యకర్తలు నాయకులు కార్యాలయం సిబ్బంది తోపాటు జుబేర్ బాబురావుయువకులు పెద్ద ఎత్తున సంఖ్యలో పాల్గొన్నారు.

# సువిధ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం...

- ఉచిత వైద్య శిభిరం నిర్వాహకులు ఆమ్ ఆద్మీ పార్టీ
- రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆకుల సంతోష్ , మనోజ్ కుమార్ ..




**(కాప్రా/శుభ తెలంగాణ)** కాప్రా డివిజన్ గాంధీనగర్ లో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆకుల సంతోష్,యువ నాయకులు మనోజ్ కుమార్ సువిధ హాస్పిటల్ వైద్య బృందం తో ఉచిత వైద్య శిభిరం నిర్వహించి ఉచిత వైద్యం - మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డా సృజిత్(ఎండ్ జనరల్ మెడిసిన్),డా రవి ప్రకాష్ రెడ్డి (డి ఎం ఓ), అశోక్ కుమార్, భవాని, ఉమాలత, లోక్ సత్తా రాష్ట్ర యూత్ అధ్యక్షులు బి శివరామ కృష్ణ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు విష్ణు వర్ధన్ రావ్(కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ),నాయకులు ఎన్ మహేష్(గాంధీనగర్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు), గాంధీనగర్ యూత్ అసోసియేషన్ సెక్రెటరీ డి ప్రభాకర్, ఉపాధ్యక్షులు జి నర్సింగ్, సభ్యులు జి హరి,బి సురేష్, ఎం ప్రసాద్, నగేశ్, సత్యనారాయణ, చందు, జీ హెచ్ఎంసి జవాన్ పి దశరథ గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీనగర్ లో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటుకు కృషి చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆకుల సంతోష్, యువనాయకులు మనోజ్ కుమార్ లకు, సువిధ హాస్పిటల్ వైద్యులకు మరియు సిబ్బందికి గాంధీనగర్ వేల్ఫేర్ మరియు యూత్ అసోసియేషన్ ల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# హజారి పోలి క్లినిక్ ఆధ్వర్యంలో ఐ అండ్ హెల్త్ చెకప్ క్యాంప్....



**(నాగారం/శుభ తెలంగాణ)** నాగారం పురపాలక సంఘంలోని పదో వార్డులో హెల్త్ క్యాంప్ మరియు ఐ చెకప్ క్యాంప్ ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ పదో వార్డ్ కౌన్సిలర్ కౌన్సిలర్ దివ్య దయాకర్ 14వ కాన్సులర్ శ్రీనివాస్ గౌడ్ అదేవిధంగా కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది హజారి పోలి క్లినిక్ జయంతి సాగర్ డాక్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అయింది అందరూ ఇలాంటి హెల్త్ క్యాంప్ మరియు సద్వినియోగం చేసుకోవాలని చంద్రారెడ్డి తెలియజేశారు అదేవిధంగా హజారి పోలింగ్ క్లినిక్ వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు ఇంకా మిగతా కాలనీలలో కూడా నిర్వహించాలని కోరడం జరిగింది

# మంత్రి మల్లారెడ్డి ని కలిసిన మాజీ మేయర్ రామ్మోహన్, కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్...



**(బోయిన్ పల్లి /శుభ తెలంగాణ)** చర్లపల్లి డివిజన్ లోని రెడ్డి కాలనీ,భగవాన్ కాలనీ,కృష్ణ కాలనీ మరియు నాగారం మున్సిపాలిటి ఒక వార్డ్ కి మధ్యలో జిహెచ్ఎంసి సంబందించిన పెండింగ్ పని గురించి హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ జిల్లా మంత్రి మల్లారెడ్డి ని బోయిన్ పల్లి లోని వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కౌన్సిలర్ గూడూరు ఆంజనేయులు తో ఫోన్ లో మాట్లాడి ఇరు కాలనీల వారికి సమస్య లేకుండా పనులను పూర్తి చేసుకోవాలని తెలిపారు. కాబట్టి రేపటి నుంచి పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కాలనీ అధ్యక్షులు చెప్పాలా సురేందర్ రెడ్డి, కాలనీవాసులు రంగారెడ్డి తెరాస నాయకుడు నాగిళ్ల బాల్రెడ్డి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య

- ఆర్థిక లావాదేవీలే కారణం
- మృతుడు బిజెపి మండల అధ్యక్షుడు కుమారుడు



**టేకులపల్లి:** మండల కేంద్రంలోని తలంపాడు క్రాస్ రోడ్ లో ఘటన చోటు చేసుకుంది ఆర్థిక వివాదాలు నేపథ్యంలో అశోక్( 26 ) సం" ముత్యాలంపాడు పంచాయతీ పరిధిలోని శాంతినగర్ చెందిన బిజెపి మండల అధ్యక్షులు బాలాజీ నాయక్ కుమారుడు ఖమ్మంలోని ఓ కంపెనీలు ఉద్యోగం చేస్తున్నారు కాగా అశోక్ శనివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు ఆదివారం ఉదయం అయినా ఇంటికి తిరిగి రాలేదు ఈ క్రమంలో పోలీసులు అనుమానితుడిని విచారించగా నిందితుడు అదే గ్రామానికి చెందిన యువకుడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మృతి దేహం కనిపించింది అతని గొంతు రెండు చేతులు మనికట్టు కత్తితో కోసి ముఖం పైన బండ రైతు కొట్టి హత్య చేశారు పోలీసుల విచారణలో నిందితుడు తామే హత్య చేసినట్లుగా ఒప్పుకున్నారు

# ఘనంగా రజాక్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం లోని జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రజాక్ పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది,అనంతరం అభిమానులు, యువజన నాయకులు పటాసులు పేల్చి ,స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అనుబంధ సంఘ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

- ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వజీర్ ప్రకాష్ గౌడ్



**ఎల్బీనగర్ :** తెలంగాణ జాతిపిత,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారత ప్రధానిగా కావాలని ఆకాంక్షిస్తూ 2018 లో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయానికి ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వజీర్ ప్రకాష్ గౌడ్ నిర్వహించిన పాదయాత్ర ఆ స్వామివారి దయవల్ల త్వరలోనే వారి ఆకాంక్ష నెరవేరబోతుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా తో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో వజీర్ ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జాతీయ రాజకీయాల్లోకి వచ్చి వారిని ప్రధానిగా, కల్వకుంట్ల తారక రామారావు ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుగా చూడాలని 2018లో యాదాద్రికి పాదయాత్ర నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. వారి ఆకాంక్ష త్వరలోనే నెరవేరబోతున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని,బిఆర్ఎస్ పార్టీ అతి తక్కువ కాలంలో కేసీఆర్ సారథ్యంలో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించి, తెలంగాణలో అందించే సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అందించే విధంగా, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించే ఒక మంచి ప్రధాని కేసీఆర్ రావాలని నిర్వహించిన పాదయాత్ర ఆ స్వామివారి దయవల్ల త్వరలోనే నెరవేరే విధంగా దేశ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చావా సత్య నాగ దుర్గ ప్రసాద్, కొమ్ము బాబు, అశోక్ జైన్, మిట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడ ఫ్రూట్ మార్కెట్

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఎల్బీనగర్ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడలో తుదిదశకు చేరుకున్న కోహెడ పండ్ల మార్కెట్ డిపిఆర్ ను వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మార్కెటింగ్ శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం మార్కెట్ నిర్మాణం కానున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం కానున్న కోహెడ పండ్ల మార్కెట్ సంక్రాంతి తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, అడిషనల్ డైరెక్టర్ ఆర్.లక్ష్మణుడు, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ శ్రీకృష్ణ మందిరంలో భగవత్ గీత పారాయణ శౌర్య దివస్



నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణ మందిరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవత్ గీతా పారాయణం శౌర్యాదివస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ వీషోకానంద తీర్థ స్వామి పాల్గొని భగవత్ గీత పారాయణం ప్రతి ఒక్కరు చేయాలని సూచించారు. విశ్వహిందూ పరిషత్ కార్యధ్యక్షులు కత్రాజి నరేందర్ మాట్లాడుతూ అయోధ్యలో నూతన మందిరము నిర్మాణం చేసుకొంటున్నామని తెలిపారు. త్వరలోనే భవ్యమైన శ్రీ రామ మందిర దర్శనము చేసుకొంటామని కూడా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బాల్కొండ ప్రఖండ భజరంగ్ దళ్ సంయోజక్ తౌటు రాజేష్ ప్రఖండ సత్సాంగ ప్రముక్ మారుతి, దీపక్ గౌడ్, తోపారం రాజు, తోపారం అశోక్, సంతోష్ మరియు గ్రామ పెద్దలు, మాతృమూర్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ నేతలపై కేంద్రం కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలి- బాబుమహాజన్ బీఆర్ఎస్ నాయకుడు



నేడు అడ్డగుడూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు బాబుమహాజన్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ ప్రలోభాలకు లొంగిపోయి బీజేపీ పార్టీలో చేరిన వారికి అందలం ఎక్కించి పార్టీ టిక్కెట్లు, చీకటి వ్యాపార సామ్రాజ్యానికి కాంట్రాక్టులు

కేంద్రం మాటవినని వారిపై సీబీఐ, ఈడీల రూపంలో దాడులు బెదిరింపులు బీజేపీ ప్రభుత్వం గవర్నర్ పదవులను వాడుకొని బీజేపియేతర రాష్ట్రాలలో అవాంఛనీయ పరిణామాలు సృష్టిస్తూ రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ఒక అరాచక వ్యవస్థగా బీజేపీ ప్రభుత్వం మార్చేసింది

గవర్నర్ వ్యవస్థను రద్దుచేసి సీబీఐ, ఈడీ లను ప్రక్షాళన చేసే బాధ్యతను సుప్రీంకోర్టు తీసుకోవాలి లేకుంటే ప్రతిపక్షాలు ప్రశ్నించే గొంతుకులు, పత్రికలు, మూగబోయి అవకాశం ఉండి నియంతృత్వం పెరిగి ప్రజల హక్కులకు భంగం కలిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి అనే విషయాన్ని సమాజానికి వివరిస్తున్నాను

ప్రజాస్వామ్యాన్ని ఖునిచేస్తూ సమాఖ్య నిర్మాణాన్ని, ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థను వ్యతిరేకిస్తూ కేవలం కేంద్ర ప్రభుత్వం ఒక్కటే ఉన్నది అన్నట్లుగా నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రశ్నించిన రాష్ట్ర ప్రభుత్వాలను ఇరుకున పెడుతూ కార్పొరేట్ అరాచక శక్తులను పెంచిపోషిస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వాన్ని బొందబెట్టి ప్రజల హక్కులను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి అని అన్నారు.

## హెూంమంత్రి గారితో కలిసి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు...



**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో జరిగిన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ సోదరుని కుమార్తె వివాహ వేడుకకు రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ తో కలిసి హాజరైన ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజు యాదవ్, బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దుండిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, సీనియర్ మహమ్మద్ రఫీ, డివిజన్ల అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, రుద్ర అశోక్, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద అమ్మాయిల పెళ్లికి మంగళసూత్రం, మెట్టెలు, చీరే, గాజులు, విరాళం

- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



**ఎల్బీనగర్ :** సికింద్రాబాద్ కు చెందిన నిరుపేద కుటుంబం పెండ్లికి ఆదివారం రోజున నాగోల్ లో ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా రవీందర్ వరలక్ష్మి కూతురు మనీష వివాహం కోసం మంగళసూత్రం మెట్టెలు, చీర గాజులు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయిల పెండ్లిలకు మంగళసూత్రం మెట్టెలు చేరే గాజులు విరాళంగా ఇవ్వడం జరుగుతున్నది. ఈ విరాళం అన్ని కులాల నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల పెండ్లిల కోసం పూస్తే, మెట్టెలు, చీర, గాజులు, సాయం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెళ్ళి కూతురు మనీష,తల్లిదండ్రులు రవీందర్ వరలక్ష్మి,ఐవిఫ్ వరంగల్ అధ్యక్షుడు పూలూరి మధు, వీరన్న భద్రకాళి టెంపుల్ ధర్మకర్త తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలు ప్రగతి విప్లవం





- ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పట్టణాలకు మహర్దశ
- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి
- రూ.93లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని పట్టణాలు,గ్రామాలు ప్రగతి విప్లవం కొనసాగుతోందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గారు అన్నారు.దేవరకొండ పట్టణంలోని 8,20 వార్డులలో రూ.90లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు,7వ వార్డులో రూ.3లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పట్టణాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో గ్రామాలు, పట్టణాలు నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైనవి అని ఆయన అన్నారు. టీఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అన్ని పట్టణాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తున్నారు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ 2016/- , 3016/- అందజేస్తున్నదని అన్నారు.ఈ ఎనిమిదిన్నర సంవత్సరాలలో ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, పండించే పంటలకు మద్దతు ధర ఇస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ లో అభివృద్ధి సాదించుకున్నాం.దేశ సంపదను అన్ని రకాల వనరులను కొల్లగొడుతున్న బీజేపీ ని ఎదుర్కొనేందుకు జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీని స్థాపించడం జరిగింది అని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక తెలంగాణ కు హక్కుగా రావాల్సిన,ఇవ్వవలసిన నిధులు ఇవ్వకుండా కావాలని ఇబ్బందులు పెడుతున్నారు అని ఆయన తెలిపారు.సీఎం కేసీఆర్ గారు దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించాలి అని దేశ ప్రజలు అందరూ కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు.

బీజేపీ నేతలు కక్ష్య సాదింపు చర్యలు చేస్తూ, కుట్రపూరితంగా ఆలోచిస్తూ వ్యక్తిగత విమర్శలు,దూషణలకు పాల్పడుతున్నారు అని ఆయన అన్నారు.జాతీయ రాజకీయాల్లో తెలంగాణ వాణిని, ఖ్యాతిని, వినిపించే విదంగా, తెలంగాణ గడ్డ గౌరవాన్ని నిలబెట్టేందుకు,ఢిల్లీలోని ఎర్రకోటపై గులాబీ జెండా ఎగురవేసే విదంగా ప్రయత్నం చేస్తున్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, కౌన్సిలర్లు వాడిత్య దేవేందర్,నేతల భాగ్యలక్ష్మిశ్రీను,కొండ్ర మల్లీశ్వరిశ్రీశైలం,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్ నాయకులు నేనావత్ శ్రీను,పొన్నబోయిన సైదులు,బోడ్డుపల్లి కృష్ణ, తౌఫిక్ ఖాద్రీ,వాడిత్య డిప్ల నాయక్,ఇలియస్,పల్లెపు అశోక్,మాచర్ల అంజయ్య,కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసులు అనారోగ్యానికి గురికాకుండా కాపాడావలసిన బాధ్యత అధికారులది...?



- దుర్గంధం వెదజల్లుతున్న హయత్ నగర్ కుమ్మరి కుంట..?
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్కూల్ విద్యార్థులు,కాలనీవాసులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

**ఎల్బీనగర్ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సామ నగర్, పద్మావతి కాలనీ లో డ్రైనేజ్ మ్యాన్ హెూల్ మీదిగా భారీ వాహనం వెళ్లడంతో పూర్తిగా ధ్వంసమై మ్యాన్ హెూల్ నుండి మురుగునీరు బయటికి రావడంతో 15 రోజులుగా దుర్గంధం వెదజల్లుతోంది. ఈ మార్గం సాయి నగర్, సామా నగర్, గాయత్రి కాలనీ, ఇన్ఫర్మేషన్ కాలనీల నుండి నిత్యం హయత్ నగర్ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్కు వందమంది పిల్లలు విద్యార్థిని, విద్యార్థినులు వెళ్లే ఈ మార్గం గుండా స్కూల్ పిల్లలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చేతుల్లో స్కూల్ బ్యాగులు చిన్నపిల్లలు కావడంతో మోకాళ్లపై వరకు మురుకు నీరు ప్రవహిస్తుండగా వస్త్రాలు తడిసిపోవడంతో కొంతమంది పిల్లలు స్కూల్ కి వెళ్లలేక ఇంటికి వెళ్లి తిరిగి వెళుతున్నారు. నిత్యం ఎంతో రద్దీగా ప్రయాణించే ఈ మార్గం గుండా వివిధ కాలనీవాసులు సుతారి పని చేసుకునే కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు. దాదాపు 15 రోజుల నుండి రోజులుగా గడుస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే కుమ్మరి కుంటలో మురుగు చేరి దుర్వాసనతో ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదు అని వానదారులు వాపోతున్నారు.ఈ పరిసర కాలనీ వాసుల రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉన్న కారణంగా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి.సామ నగర్ లో ధ్వంసమైన మ్యానువల్స్ యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేయించి కాలనీవాసులు అనారోగ్యానికి గురికాకుండా కాపాడవలసిన బాధ్యత అధికారులది...?



జరుపుల లక్ష్మి ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ (కాంగ్రెస్) గా 2019 జనవరి లో ఏన్నికైనారు.సర్పంచ్ గా కోనసాగుతు గ్రామములో సేవా కార్యక్రమాలు చేస్తు కరోన సమయంలో నిత్యావసర సరుకులు తన స్వంత ఖర్చుతో పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థులకు తన వంతుగా ఆర్థిక సహాయం చేస్తుంది.భావి ప్రధాని రాహుల్ గాంధీ గారు నృతనంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆన్లైన్ ఎలక్షన్లో పోటి చేసి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షురాలు విజయం సాధించారు.ఇమె పనితనాన్ని గుర్తించిన ఆధిస్టానం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గా అవకాశం కల్పించడం జరిగింది.

## వ్యవసాయరంగాన్ని రక్షించుకోవడానికి రైతు కూలీలు పోరాడాలి

- పాలక వర్గాల కుటిల నీతి వలన నాశనంఅవుతున్న వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి
- అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి అచ్యుత రామారావు

పాలక వర్గాల కుటిల నీతి వలన నాశనమవుతున్న వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం పోరాడుదాం అని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి అచ్యుతరామారావు అన్నారు. గత 75 సం?లుగా దేశంలోని పాలక వర్గాలు అనుసరించిన రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా వ్యవసాయరంగం ఉంపశయ్య పైకి చేరిందని, రైతాంగం అప్పుల ఊబిలో కూరుకు పోయారని,వ్యవసాయరంగాన్ని రక్షించు కోవటానికి రైతుకూలీలు పోరాటానికి సిద్ధం కావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కె ఎం ఎస్) రాష్ట్ర అద్యక్షులు కొండపల్లి అచ్యుత రామారావు పిలుపునిచ్చారు. ఈ రోజు కొరివి మండల కేంద్రంలో జరుగుతున్న ఏఐకేఎంఎస్ జిల్లా మహాసభలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. 75సం॥ఎరాల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపు కొంటున్న సందర్భంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని 2022నాటికి రెట్టింపు చేస్తానని యిచ్చిన హామీ నీటి మూటగా మారిందని విమర్శించారు. అమృతోత్సవ సంబరాలు జరుపుకోవాల్సింది పెట్టుబడిదారులు, సంపన్నులు తప్ప రైతు కూలీలు కాదని ఆయన అన్నారు. అంపశయ్యపై వున్న వ్యవసాయ రంగాన్ని రక్షించటానికి పూనుకోవాల్సిన పాలకులు ఆదిశగా ప్రయత్నాలు చేయకపోగా వ్యవసాయరంగాన్ని పెట్టుబడి దారులకు కట్ట బెట్టడానికి పూనుకొని 3 వ్యవసాయి చట్టాలు తెచ్చారని అన్నారు. ఉత్తర భారత రైతాంగం మహత్తర పోరాటం ద్వారా ఆ చట్టాలను నిలువరించారని,ఆ ప్రమాదం యింకా తొలగి పోలేదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగాన్ని రైతులను ఆదుకొంటున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభతాలు ప్రగల్భాలు పలుకుతున్నాయని, అవన్నీ బూటకమైనవని అన్నారు. పాలకులు వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ఫలితాంగాన్ని రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని 1995 నుండి 2010 వరకు 2,56,913 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నారని, ఒక్క గత సంవత్సరంలోనే 12,600 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నారని, రోజుకు 375మంది వ్యవసాయరంగాన్ని వీడుతున్నారని అన్నారు.ఈ గణాంకాలు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనాలుగా వున్నాయని ఆయిన అన్నారు. ఒక వైపు మోదీ ప్రభుత్వం గత 5సంవత్సరాల.కాలంలో 10 లక్ష కోట్ల రూపాయల కార్పొరేట్ కంపెనీల అప్పలను మాఫీ చేసిందని,రైతులకు మాత్రం మద్దతు ధర చట్టాన్ని చేయకుండా దాట వేస్తున్నదని ఆయన విమర్శించారు. వ్యవసాయకూలీలకు, కౌలు రైతులకు ఎలాంటి చట్టాలు చేయకుండా వారికి కనీస హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ గిరిజనుల జీవనాధారమైన పోడు భూములను గుంజుకొని వారిని బజారున పడేస్తున్నారని విమర్శించారు. రైతు పంటలకు గిట్టుబాటుధర చట్టాన్ని రైతు రుణ విముక్తి చట్టాన్ని సాధించు కొనేవరకు పోరాడాలని, వ్యవ సాయరంగాన్ని కార్పొరేట్ శక్తుల నుండి కాపాడు కొనేందుకు పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, ఐఎఫ్టియు జిల్లా అద్యక్షులు ఎస్.కె.మదార్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు శివ్వారపు శ్రీధర్, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి దేశెట్టి రామచంద్రయ్యలు ప్రసంగించారు. సభకు ఏఐకేఎంఎస్ జిల్లా అద్యక్షులు సనప పామ్మయ్య, ఉపాధ్యక్షులు మేకల ఉప్పులయ్య, సహాయ కార్యదర్శి, గుజ్జ దేవేందర్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభకు ముందు సంఘం జండాను సనపపొమ్మయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బానోత్ సర్సింహా,సంద వెంకన్న, ఎస్.కె తాజ్ పాష, పూనెం లింగన్న, బట్టు నాగేశ్వరరావు, కోడి నర్మయ్య, అడ్డూరి వెంకన్న,పాక వెంకన్న, యదగిరి యుగెంధర్,నాదెండ్ల శ్రీనివాస్, గజ్జి లింగయ్య పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదారపు నాగరాజు, బోనగిరి మధు, వివిధ మండలాల నుండి 120 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com